ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 14 ఏప్రిల్, 2026 | పేజీలు :08

## కవిత చర్యలకు తడబడుతున్న కెటిఆర్



వివరాలు మెయిన్‌లో...

## సింగూరు ప్రాజెక్టు డ్యామ్ సేఫ్టీ పనుల పరిశీలన



### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సింగూరు ప్రాజెక్టు సేఫ్టీ పనులను పరిశీలించారు. డ్యామ్ సేఫ్టీ పై ఇరిగేషన్ అధికారులు చేపట్టుతున్న పనులను క్షేత్రస్థాయిలో మంత్రి పరీశీలించారు. వచ్చే 50 ఏళ్లు సింగూరు ప్రాజెక్టు ధ్యాం నిలిచేలా ( నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ నింబదనల మేరకు) నిర్మాణ పనులను చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యూటిఫికేషన్ పై చర్చించారు. సింగూరు ప్రాజెక్టు సిలారంపు రాజనర్సింహ కాలువ (ప్రదాన కాలువ) లైనింగ్ వర్క్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సింగూరు ప్రాజెక్టు లో ఉన్న ఐలాండ్ అభివృద్ధిపై టూరిజం అధికారులతో చర్చించారు. ఐలాండ్ అభివృద్ధి బోటింగ్ పార్కులు గార్డెన్, బ్యూటిపికేషన్ కాటేజీల నిర్మాణం ,రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్ టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పనుల వేగవంతం పై ఆడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్వరలో సింగూరు డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధిపై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పనులు వేగవంతం పై అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. త్వరలో సింగూరు డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధి పై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ బ్యూటిపికేషన్ తో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడం పై సమీక్ష నిర్వహించారు. అనంతరం అందోల్ నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల స్పోర్ట్స్ పసిలిటీస్ కల్పనకు అవసరమైన ప్రతిపాదను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## ప్రజల్లో అవగాహన పెంచేందుకే ‘అరైవ్ అలైవ్’

### హనుమకొండలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రం
### పాల్గొన్న ఎమ్మెల్సీ,జిల్లా కలెక్టర్‌లు,కుడా చైర్మన్




**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజలో అవగాహన పెంచేందుకే ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం అని పలువురు వక్తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి.ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగిస్తూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.పోలీసుల కళాజాతా, తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన సామూహిక కార్యక్రమాలు ఆకట్టుకోగా,ప్రజల్లో అవగాహన పెంచి కనువిప్పు కలిగించాయి.అంతకుముందు పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో కాలోజి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో రోడ్డు భద్రతపై ప్రదర్శించిన ఎగ్జిబిట్లను ఎమ్మెల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు సందర్శించి తిలకించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యా రాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలి

### మున్సిపల్ కార్యాలయం ముందు కాళీ బిందెలతో ధర్నా




**ప్రజాపక్షం/భూపాలపల్లి** :భూపాలపల్లి పట్టణ కేంద్రం లోని సర్వే నెంబర్ 280లో గత ఐదు సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్న గుడిసె వాసులకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు కాలి బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా ఎండాకాలం మంచినీళ్ల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. భగత్ సింగ్ కాలనీలో గత సంవత్సరం భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఒక బోర్ వేసినప్పటికీ భగత్ సింగ్ కాలనీలో పర్మినెంట్ గా ఉంటున్న సభ్యుల సంఖ్య సుమారు 400 కుటుంబాలు పెరగడంతో మంచినీళ్ల సమస్య తీవ్రంగా పెరిగిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి పర్మినెంట్ ఉంటున్న భగత్ సింగ్ కాలనీ సమస్యలు ఎవరు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్, చైర్మన్ చొరవ చూపి భగత్ సింగ్ కాలనీకి దగ్గరలో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా కాలనీకి మంచినీటి కొరత లేకుండా లేకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే రోడ్లు సైడ్ డ్రైనేజ్ కరెంటు ఇతర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య మాట్లాడుతూ, ఈ సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజ్ సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల జోసెఫ్, గోలి లావణ్య, ఎండి యాకూబ్ పాషా, గంప రాజు,పీక రవి, పెద్దమాముల స ంధ్య, వాసం రజిత, నాగమణి, ఇటుకల శ్రీలత, శ్రావణి, సుభద్ర, కట్ట కోళ్ల భారతి, ఎకు రాముల 300 మంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి వాహనం నడుపవలెనని, జనగామ జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ ఝా, ఆయన అన్నారు. మండలంలోని నెల్లుట్ల గ్రామం లోని గల గ్రామపంచాయతీ కార్యాలయంలో, మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక భాగంలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల్లుట్ల గ్రామంలో, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, జనగామ జిల్లా కలెక్టర్, సంజయ్ కుమార్ ఝా, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ హాజరై వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్క వాహన దారులు, హెల్మెట్ ధరించి వాహనం నడుపాలని, కారు నడిపే వాహనం దారులు సీట్ బెల్ట్ ధరించి వాహనం నడిపినప్పుడే, సురక్షితంగా మన గమ్యస్థానానికి చేరుతామని వారు అన్నారు. మద్యం సేవించి వాహనాలు జరిపితే, ప్రమాదాలు జరుగుతాయని, మనతోపాటు, ఇతరు వాహనదారులకు కూడా హాని కలిగించి, ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. వాహనం నడిపే దారులు పోలీస్ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రాణాలు కోల్పోకుండా, రక్షించుకోవాలని వారు సూచించారు. అనంతరం సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, జనగామ పట్టణ పారిశుద్ధమైన నీరు, నెల్ల చెరువులోకి రాకుండా ఎస్‌డిపి ప్లాంట్ ద్వారా నీటిని శుద్ధి చేసి పంపాలని, చెరువును పూడిక తీయించి, పోచమ్మ గుడి రోడ్డు పునరుద్ధరించాలని, జనగాం సూర్యాపేట రహదారిపై ఉన్న మూడు మద్యం దుకాణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఊరికి ఒక మూడు కిలో మీటర్ల దూరంలో తరలించాలని, సభా దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ సంజయ్ కుమార్ ఝా, విషయాలపై త్వరలోనే పనులు పూర్తి చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నూరుద్దీన్, ఎస్సై శ్రావణ్ కుమార్, సర్పంచులు, బూడిద సదానందం, గాదపాక విష్ణు, ఎడ్ల లావణ్య రాజు, ఉప సర్పంచ్ లు గట్ట గల్ల రాజయ్య, దామెర ప్రభాకర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రవీణ్ కుమార్, రోండ్ల శ్రీనివాస్ రెడ్డి, సిసి శ్రీకాంత్ రెడ్డి, ఏఎన్‌ఎం సంపూర్ణ, విడిసి చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, వార్డు మెంబర్లు అనిల్, శోభారాణి సందీప్, కారోబార్ బోయిని సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మృతిపై విచారణ జరిపించాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**బాలుడి మరణానికి కారణమైన ఘటన పై విచారణ జరిపించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని తారక రామ కాలనీకి చెందిన ఇరుగు అశ్విని నందన్ పసి బాలుడు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ పసి బాలుడు మృతి పై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు గోవిందరావుపేట గ్రామ పంచాయతీ పాలక మండలి కోతుల నివారణ లో భాగంటా విశాహారాన్ని చిన్న పిల్లలు ఆడుకునే ప్రాంతంలో పెట్టడాన్ని వారు తప్పు పట్టారు గ్రామ పంచాయతీ పెట్టిన విష ఆహారం తిని ముక్కుపచ్చలారని పసి బాలుడు ఆశ్విని నందన్ మృతి చెందడం జరిగిందని ఆరోపించారు కోతుల నివారణకు అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు కోతుల నివారణ కోసం ఇలాంటి విధానాన్ని అవలంబించడం ఘోరమని అన్నారు గ్రామ పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు కోతుల నివారణ పేరుతో వారి తల్లాదండ్రులకి తీరని శోకాన్ని మిగిల్చారని తెలిపారు ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఉన్నత అధికారులతో విచారణ జరిపి బాలుడి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధికార పార్టీ నాయకులు వాస్తవాలను బయటికి రానివ్వకుండా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు ఇలాంటి తప్పుడు విధానాలు మానుకోవాలని హితవు పలికారు అదేవిధంగా ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గుండు రామస్వామి అంబాల మురళి నాగ రాజు కృష్ణారావు రాజు సదానందం ఐలయ్య నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/ములుగు:**మార్చి 14వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 13వ తేదీ వరకు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్దార్థ రెడ్డి తెలిపారు. పరీక్షలు సమర్థవంతంగా పూర్తి చేసినటువంటి ఏసిజిఈ, చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది అందరికీ డిఈఓ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన వివిధ శాఖల అధికారులకు, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఒకేషనల్ పరీక్ష రాసే విద్యార్థులకు 15వ తేదీ రోజు పరీక్ష ఉన్నందున వారు విధిగా హాజరు కావాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టి కృషి అవసరం

**ప్రజాపక్షం/నెక్కొండ:**గ్రామంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు, అధికారులు కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. ఈ నేపథ్యంలో నెక్కొండ గ్రామ పంచాయతీ పరిధిలో పోలీసులు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం స్థానికంగా చైతన్యం కలిగించింది. మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా మోడల్ స్కూల్ టర్నింగ్, వైఎస్ఆర్ సెంటర్ నుండి వెళ్లే దారి ప్రాంతాలను ప్రమాదాలకు అధిక అవకాశమున్న ప్రదేశాలుగా గుర్తించారు. ఈ ప్రాంతంల్లో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలని గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్అండ్‌బి విభాగాన్ని కోరారు. అలాగే పిహెచ్‌సి సమీపంలో ఉన్న ప్రమాదకర వ్యవసాయ బావిని పూడ్చాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. స్థానిక ఎస్ఐ మహేందర్, పంచాయతీ కార్యదర్శి దయ్యాల రవీందర్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చునని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** దేశంలోని యావత్ అన్ని రంగాల ఉద్యోగ, కార్మికులు భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని, భారత రాజ్యాంగం ఉద్యోగులకు కార్మికులకు కల్పించిన హక్కులను హరించే విధానాలు తీసుకొస్తూ, సామాజిక అణిచివేతలకు పాల్పడుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శిఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని, సిఐటియు ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సవాళ్లు, కార్మికుల పాత్ర అనే అంశంపై జిల్లా సెమినార్ నిర్వహించారు. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను ప్రకాష్ అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యవక్తగా సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నేటికీ కులవివక్ష, అంటరానితనం అసమానతలు నిరక్షరాస్యత కొనసాగుతున్నాయని, బడుగు, బలహీన వర్గాలు, దళిత సామాజిక వర్గాల సంబంధించిన కార్మికులు రెండు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఒకటి తను పనిచేసే ప్రాంతంలో చాలీచాలని వేతనాల సమస్యలు, పనిభారం, ఇలాంటి అనేక సమస్యలతో పాటు, సామాజిక అణిచివేతలకు గురవుతున్నారని, వారు నివసించే ప్రాంతాల్లో సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వీరికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కాకపోవడమే ప్రధాన కారణమన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్రం బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని అందులో భాగంగానే దళితలు క్రిస్టియన్ మతంలోకి వెళితే ఎస్సీ హోదాను తొలగిస్తామని కుట్రలో పన్నుతుందన్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టడంలో ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సింగారపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి జీవన్ కుమార్, సాంబయ్య, రామకృష్ణ, వినయ్, భిక్షపతి, ప్రభాకర్, దాసు, రాజేశ్వర్, కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు

## రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం




**ప్రజాపక్షం/ములుగు:**రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు...2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 13 నుండి వారం రోజుల పాటు 18వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నేర్చుకోవడంతో రక్షణ...సాంకేతికతతో మార్పు అనే నినాదంతో ఈ ఏడాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిఏ రోడ్ సేఫ్టీ ఛాంపియన్ అంటూ పిలుపునిస్తూ, జిల్లాలోని వాహనదారులు, విద్యార్థులు, ప్రజలందరూ రహదారి నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా రహదారి ప్రమాదాల్లో భారత్ అగ్రస్థానంలో ఉండడం అందరిని ఆందోళనకు గురి చేస్తున్న అంశమని గత ఏడాది గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా సుమారు 4,80,000 ప్రమాదాలు జరుగగా, అందులో దాదాపు 1.70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ మరణాల వలన జిడిపిలో సుమారు 3.14 శాతం ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, రహదారి ప్రమాదాలకు గురవుతున్న వారిలో 80 శాతం మంది 18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గలవారే. కుటుంబానికి ఆధారమైన వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌స్పెక్టర్ వినోద్, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫిక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బక్కి అశోక్ ఎంపిక



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన నిరాడంబర నాయకుడు బక్కి అశోక్‌ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. చంద్రుగొండ గ్రామం నుండే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన అశోక్, తన చాతుర్యం, మృదు స్వభావంతో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందాడు. ప్రజా సమస్యలపై ఎప్పటికపుడు స్పందిస్తూ, జనజీవన స్రవంతిలో ప్రజా నాయకుడిగా ఎదిగిన నాయకుడిగా పేరు సంపాదించాడు. అశోక్ భార్య కవిత గతంలో మండల జడ్పిటిసిగా సేవలందించగా, ప్రస్తుతం చంద్రుగొండ గ్రామ సర్పంచ్‌గా ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటున్నారు. అశోక్, ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి విశ్వసనీయ అనుచరుడిగా గుర్తింపు పొందాడు. ఈ విశ్వాసాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ అధిష్టానం జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత కీలక బాధ్యతను అప్పగించినందుకు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని, అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలక సేవ చేయడం తన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్, ప్రజా అవసరాల మేరకు మరింత సమర్థంగా పనిచేసి పార్టీకి, ప్రజలకు సేవ చేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## ఎంఎల్ఏ దొంతిని కలిసిన మండల పార్టీ అధ్యక్షుడు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిని వరంగల్ జిల్లా నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మర్యాద పూర్వకంగా మండల పార్టీ నాయకులతో కలిశారు . సోమవారం హన్మకొండ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నివాసంలో చరణ్‌సింగ్‌కు మండల పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మరాద పూర్వకంగ కలిసి పూలబొకే అందజేశారు . ఈ సందర్భంగా ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా కార్యకర్తలను కలుపుకోని పోవాలని ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయ్యాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేల చూసి ప్రభుత్వ పని తీరును ప్రజలకు వివరించాలన్నారు . మండల పార్టీ బాధ్యతలు చేపట్టిన మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి నా పై నమ్మకంతో అప్పగించిన పార్టీ బాధ్యతలు నేరవరుస్తానని ,పార్టీ బలోపేతంనకు కృషి చేస్తానని చెప్పారు . పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి అధేశానుసారం పని చేయుటకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి , మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,ఎర్రబెల్లి రఘుపతిరావు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ,చార్ల శివారెడ్డి ,మండల పార్టీ నాయకులు ,జిల్లా మునేంధర్ ,జంగిలి మోహన్ ,బత్తిని మహేష్ ,ముచ్చింపుల సర్పంచు ఇస్తారి శేఖర్‌గౌడ్ ,బత్తిని మల్లయ్య ,భూక్యభావ్‌సింగ్ ,మాలోతు మోహన్ ,మాసనపెల్లి అఖిల్ ,డ్యాగల కృష్ణ ,పవన్‌పాల్గొన్నారు .

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:**ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత గురించి ప్రజలకు కల్పించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని అన్నారు. హెల్మెంట్ పెట్టుకుంటే ప్రమాదం జరిగినట్లయితే ప్రాణాపాయం నుండి బయట పడే అవకాశం ఉంటుందని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెంట్ వాడే విధంగా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గారే సహేంద్ర బిక్షపతి, ఉప సర్పంచ్ మచ్చ రమేష్, కార్యదర్శి వల్లే వినోద్ కుమార్, వార్డు సభ్యులు గారే కళ్యాణి విష్ణు, ఎండి ఫెరోజ్, పిరని రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో గ్రీవెన్స్(ప్రజావాణి) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు టౌన్ ప్లానింగ్ 40, ఇంజనీరింగ్24, రెవెన్యూ 07, హెల్త్, శానిటేషన్ 08, నీటి సరఫరా 05, హార్టికల్చర్ 01, మొత్తం 85 వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్ రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

## ప్రజావాణి..గిరివాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజావాణి..గిరివాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి..గిరివాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆర్జీదారుల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వారి నుండి దరఖాస్తులను స్వీకరించి ఆయా శాఖల అధికారులకు అందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేస్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటి రండి..మీ కోసం మీ కుటుంబ ఎదురుచూస్తుంది

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇంటి రావాలని..మీ రాక కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. "ప్రజా పాలన ' ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకుగా నేటి నుండి ఈ నెల 18 తేది వరకు చేపట్టిన అరైవ్'అలైవ్ కార్యక్రమములో భాగంగా ఎల్కతుర్తి మండలం చింతల్ పల్లి గ్రామంలో ఎల్కతుర్తి పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల్ పల్లి గ్రామంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించి రీతిలో ఎర్పాటు చేసిన బైక్ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్, సెంటర్ జోన్ డిసిపి ధార కవిత, స్థానిక పోలీస్ అధికారులు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులతో బైక్ ర్యాలీలో పాల్గొని గ్రామస్తులను ఉత్తేజ పరిచారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయము అవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా నడపాల్సి వుంటుందని. ముందుగా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటంతో పాటు, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణించడం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించి వాహనం నడపటం ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రమాద భారిన పడకుండా హెల్మెట్‌తో రక్షించ బడుతారని, అలాగే యువత అతివేగంగా వాహనాలను నడిపి మృత్యువాత పడవద్దని. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని. ఈ రోడ్డు ప్రమాదాలు ఎంతో మంది తల్లిదండ్రులకు కన్నీళ్ళకు కారణమవుతున్నాయని. ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా వాహనంగా నడపటంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి వుండటంతో పాటు వాటిని అచరించాలని సిపి తెలియజేసారు. అనంతం చింతల్ పల్లి గ్రామంలోని వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి రావలని లేదంటే గ్రామంలో ప్రవేశం లేదని గ్రామ సభలో తీర్మానం చేసేరు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీలు చేసారు. ఈ కార్యక్రమములో కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, కాజీపేట్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎల్కతుర్తి, ముల్కనూర్ ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ ఛైర్మన్ సంతాజీతో ఇతర పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూడూరు ఎంఇఒగా ఆడపు సుజాత బాధ్యతలు స్వీకారం

ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం విద్యాశాఖ అధికారిగా గూడూరు బాలికల పాఠవాల హెడ్మాస్టర్ సుజాత సోమవారం బాధ్యతలను స్వీకరించారు .ఇంతకు ముందు గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించిన ఆమే తన అనుభవాన్ని మండలంలోని విద్యా అభివృద్ధికి వినియోగిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేస్తానని స్పష్టం చేశారు.విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి ఉపాధ్యాయులు సామర్థ్య పెంపు పాఠశాల మౌలిక వసతులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో గూడూరు మండలానికి చెందిన వివిధ ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీలు మండల విద్యా వనరుల కేంద్రం ఎంఇఆర్సి సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు ఆగవు..

ప్రజాపక్షం/నర్సింహులపేట:ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా సంక్షేమ పథకాలు మాత్రం ఆగవని సర్పంచ్ సేవ్యానాయక్,మండల పార్టీ అధ్యక్షుల జినుకల రమేష్ అన్నారు .సోమవారం మండలంలోని అజ్మీరా తండా గ్రామ పంచాయితీ పరిధిలోని బుద్ద తండాలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవారికి భరోసా,భద్రత కల్పించే విధంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తూనే,200యూనిట్ల ఉచిత విద్యుత్,పేదలకు సన్న బియ్యం,రైతు రుణా మాఫీ ,మహిళలకు వడ్డీలేని రుణాలు మొదలైనా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నప్పటికి ప్రతిపక్షలు మాత్రం విమర్శించడంలోనే ఆనందాన్ని వెతుకుంటున్నాయన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరోజు రాజశేఖర్ ,మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేరి రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మెగ్యనాయక్ ,ఉప సర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

## నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుమల్ చౌహాన్

ప్రజాపక్షం/నెక్కొండ:నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది తిరుమల్ చౌహాన్, తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల్ చౌహాన్ మాట్లాడుతూ పార్టీ కోసం తను ఎప్పటికీ అంకితభావంతో పనిచేస్తానని, కార్యకర్తలే పార్టీ బలం అని పేర్కొన్నారు. ఎంఎల్ఏ మాధవరెడ్డి చూపిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటూ, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. పార్టీకి ఎలాంటి ఇబ్బంది వచ్చినా ముందుండి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

ప్రజాపక్షం/ములుగు:రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం అని, రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు...2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 13 నుండి వారం రోజుల పాటు 18వ తేదీ వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నేర్చుకోవడంతో రక్షణ...సాంకేతికతతో మార్పు అనే నినాదంతో ఈ ఏడాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిపి రోడ్ సేఫ్టీ ఛాంపియన్ అంటూ పిలుపునిస్తూ, జిల్లాలోని వాహనదారులు, విద్యార్థులు, ప్రజలందరూ రహదారి నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, ఆర్‌డిఓ వెంకటేష్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌స్పెక్టర్ వినోద్, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫిక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు గంగిశెట్టి మధురమ్మ చీరల పంపిణీ



ప్రజాపక్షం/నడికూడ: ప్రజాపక్షం పత్రికలో కథనం చూసి చీరల పంపి హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో గల పేద వృద్ధ మహిళలకు సర్పంచ్ బండి రేణుకశంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా వృద్ధులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను పంపిణీ చేశారు.మంచానికే పరిమితమై నడవలేని దీనస్థితిలో గల ఎలాంటి ఆధారం లేని 12 మంది వృద్ధ మహిళల ఇండ్లకు స్వయంగా వెళ్ళి చీరలు పంపిణీ చేశారు.వీరికి ప్రతిరోజు భోజనాలు సర్పంచ్ గారే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజాపక్షం దినపత్రికలో వృద్ధులకు అండగా సర్పంచ్ బండి రేణుక వార్త ప్రచురించినదివ దివి చలించిపోయి మా అమ్మ జ్ఞాపకార్థంగా మధురమ్మ ట్రస్ట్ తో నేను చీరలు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ సభ్యులు జగదీశ్వర్ తెలిపారు.సర్పంచ్ బండి రేణుక శంకర్ మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ వారి సేవలు అమోఘమని మా గ్రామ వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా మా గ్రామం,వృద్ధుల తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ యువకులు రమాకాంత్,పొన్నం చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూడూరుకు నియోజకవర్గ హోదా కోసం అఖిలపక్ష ఆందోళన

ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గూడూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నేతలు ఆందోళనకు దిగారు. నియోజకవర్గ సాధన సంయుక్త కార్యాచరణ కమిటి (జేఏసి) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈకార్యక్రమంలో పలువురు నాయకలు పాల్గోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జేఏసి ప్రతినిధి బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి కత్తి స్వామి ఖాసీం రమేష్ నాయక్ కొమ్మలునాయక్ మేరెడ్డి సరేందర్ యాకాంబ్రం మాట్లాడుతూ గూడూరును నియోజకవర్గ హోదా కల్పించేందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు.గతంలో తాలుకా సమితి బ్లాక్ కేంద్రంగా ఉన్న గూడూరు ప్రాంతం చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉందని ప్రస్తుతం కూడా పోలీస్ సర్కిల్ అటవీ శాఖ సబ్ డివిజనల్ కార్యాలయం ఎక్సైజ్ ప్రోహిబిషన్ ఐసిడిఎస్ వంటి కీలక శాఖలు కార్యాలయాలు ఇక్కడ ఉన్నాయని తెలిపారు.అదనంగా ఈ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్న ఖనిజ వనరులు విస్తారమైన అడవులు గూడూరును నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేయాడానికి అనుకూలమని చేప్పారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు అవకాశం ఉన్న నేపథ్యంలో గూడూరును కూడా వెంటనే నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గూడూరు నుండి పెద్ద ఎత్తున కార్లుతో కలెక్టర్ కార్యాలయానికి వరకు జేఏసి నాయకలు చేరుకోని ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో జేఏసి నాయకలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకూడదు



ప్రజాపక్షం/నర్సంపేట : యువత అతివేగం పట్ల జాగ్రత్తగా ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్, తహసీల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి ఏప్రిల్ 18 వరకు నిర్వహించే అరైవ్ అలైవ్ కార్యక్రమం నర్సంపేట టౌన్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అరైవ్ అలైవ్ అంటే కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఇది ఒక ప్రాణ రక్షణ ఉద్యమమన్నారు. యువత అతివేగం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు ఎలాంటి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఒక ముఖ్యమైన చర్యగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది చేత రోడ్డు ప్రమాదాల నివారణకై తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్స్ భూక్య మాత్రు రాథోడ్, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలుకంటి విజయ్, వేముల సంధ్య సాంబయ్య గౌడ్, ముత్తినేని వెంకన్న, హనుమకొండ శ్రీధర్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, కొంపెల్లి వీణ విజేందర్ రెడ్డి, పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా కేయూ మార్నింగ్ వాక్

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఈనెల 14వ తేదీన కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించబోయే మార్నింగ్ వాక్ ను విజయవంతం చేయాలని పి డి ఎస్ యు నాయకులు కోరారు.సుబేదారిలోని జార్జి రెడ్డి భవన్ లో ఉమ్మడి సమావేశమును జరిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్నింగ్ వాక్ ఉదయం కేయూసీ రెండవ గేటు నుండి ఉదయం 6 గంటలకు ప్రారంభమై మొదటి గేటు వరకు జరుగుతుందని అనంతరం సంస్మరణ సభ ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూర్వ, ప్రస్తుత నాయకులు, విద్యార్థులు ఇతర ప్రజా సంఘాల నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి. నరసింహా రావు మర్రి మహేష్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు బి. వంశీకృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయక కార్యదర్శి ఎడవల్లి అనిల్, యూనివర్సిటీ నాయకులు రాంబాబు, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో ఆదివారం సాయంత్రం పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేయు క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు అదేగ్రామంలో దేవరాజుల జంపయ్య అనే వ్యక్తి టిఎస్ ఎఫ్‌బి 1436 మహింద్ర ట్రాక్టర్‌తో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా మొరం,ఇసుకనుతరలిస్తేచట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు.

## వంద పడకల హాస్పిటల్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలో నిర్మించనున్న 100 పడకల హాస్పిటల్‌కు కేటాయించిన దేవాదాయ శాఖ భూమిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, వీలైనంత త్వరగా భూమికి బౌండరీలు ఏర్పాటు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూవర్ధన్నపేట ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 100 పడకల ఆధునిక హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పట్టణ ప్రజలకు సమీపంలోనే అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. ఈ హాస్పిటల్ నిర్మాణం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలోని వేలాది మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు లభిస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ భూమిని హాస్పిటల్ నిర్మాణానికి కేటాయించినందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. త్వరలోనే హాస్పిటల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, కౌన్సిలర్లు పాపారావు, కమిలిఖీమానాయక్, దేవేందర్, వాణి కుమారస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న, నాయకులు రామకృష్ణ, మహేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఆర్వో సబ్ రిజిస్ట్రార్-I సస్పెన్షన్

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ఆర్ వో సబ్ రిజిస్ట్రార్1 జమలాపురి రామనర్సింహారావును సస్పెండ్ చేస్తూ కమిషనర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్వర్వులు సోమవారం వరంగల్ కార్యాలయానికి చేరుకోనున్నాయి. ఈ నెల 3న అవినీతి నిరోధక శాఖ అధికారులు వరంగల్ ఆర్ వో కార్యాలయం మీద దాడులు చేసి అక్రమ రిజిస్ట్రేషన్లు, అక్రమ ఆస్తులను గుర్తించారు. అవినీతికి పాల్పడినందుకుగాను సబ్ రిజిస్ట్రార్2 ఆనంద్ ను ఇప్పటికే సస్పెండ్ చేశారు.రామనర్సింహారావుపై చర్యల కోసం డిప్యూటీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ జనరల్ సుభాషిణి కమిషనర్ కు సమర్పించారు. ఆయనపై ఈ నెల 10న చర్యలు తీసుకున్నారు. కానీ సెలవులు రావడంతో ఉత్తర్వులు ఇంకా వరంగల్ కార్యాలయా నికి అందలేదు. వరంగల్ ఆర్ వో కార్యాలయంలో ఏక కాలంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడటం, అక్రమ ఆస్తులు కలిగి ఉండటం సంచలనం కలిగించింది.రామనర్సింహారావు, ఆనంద్ కు మధ్య ఆన్ లైన్లో రూ.43 లక్షల లావాదేవీలు జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించిన విషయం తెలిసిందే.

## త్రికుటేశ్వరాలయ నూతన కమిటీ చైర్మన్‌గా ఆదిరెడ్డి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :**మండలంలోని కాకతీయుల కాలం నాటి ప్రాచీన కట్టడం త్రికుటేశ్వర ఆలయ నూతన కమిటీని సోమవారం గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్రికూటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా కాశిరెడ్డి ఆదిరెడ్డి, వైస్ చైర్మన్లుగా వడ్డేపల్లి చక్రపాణి, బొక్కల శ్రీకాంత్ రెడ్డి, నాగిళ్ల అరుణ్ కుమార్ కోశాధికారిగా ఏనుగు శివకృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీగా మామిడాల శ్రావణ్ కుమార్ ఎన్నికయ్యారు. మిగతా పాలకవర్గ సభ్యులను అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే చేపడుతామని నూతన పాలకవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఊరడి జయపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, దేవరాజు శంకర్, ఏనుగు ధర్మారెడ్డి, మాధవరెడ్డి, కొర్ర శ్రీకాంత్, మామిడాల చంద్రశేఖర్, వీరబ్రహ్మం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాద మరణాలను నివారించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి వద్ద స్థానిక సర్పంచ్ బెల్లం ఉమారాణి రాజీవ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ నరేష్ పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమానాలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16 వరకు రోడ్డు ప్రమాదాల నివారణ, లైసెన్స్‌ల జారీ, వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు. గ్రామ ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, పంచాయితి కార్యదర్శి బాలకిషన్, వార్డు సభ్యులు యాద రాములు, అనిత, సురేష్, శ్రీనివాస్, సీఏలు పద్మావతి, కీర్తన, లక్ష్మి, అంగన్వాడి టీచర్లు కవిత, శ్రీలత, నాగమణి, ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం గ్రామ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గ్రామ కమిటీ ఎన్నిక జరిగినది. సోమవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి ఇరుసడ్ల సదానంద ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది.గ్రామ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా పసుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కాకాని శ్రీధర్, వంగేటి వేణు,తాటిపర్తి రంగారావు,జనరల్ సెక్రెటరీ వాసిరి సాంబరావు ,కార్యదర్శులు ఒడ్డె పల్లి రాజు ,మేడ రామస్వామి, బిట్ల శ్రీరామ్ మూర్తి ,కోలా రాజేందర్,సంయుక్త కార్యదర్శులుగా పోతరాజు ఈశ్వర్, మానగాని రాజు ,కోశాధికారి ఆర్షం మధుకర్ ,కార్యవర్గ సభ్యులు గా శనిగరపు వీరన్న ,ఉడుత తిరుపతి,లొల్లాటి బాబు రావు ,వంగేటి లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులుగా వక్కల కుమార్,పోతరాజు రాజు ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇరుసడ్ల సదానందం, మండల అధ్యక్షులు ఎండి బాబుమియా, ప్రధాన కార్యదర్శి రాజన్న,మండల నాయకులు వంగేటి ప్రభాకర్ పాల్గొన్నారు .

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 14న ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు, శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న పరీక్షా కేంద్రంలో మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో హెచ్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన హెచ్ మార్ట్ సూపర్ మార్కెట్‌నుటిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి సూపర్ మార్కెట్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. వ్యాపారులు నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యాపారవేత్తలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి-కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జేసి బెన్షాలోమ్‌తో కలిసి జిలీల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 258 ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, అధికారులు కోదండరాములు, అంబికా సోని, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పదవికే వన్నెతెచ్చిన నాయకుడు శ్రీపాదరావు

### డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్

### ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదారవు వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ గా పనిచేసి ఆ పదవికి వన్నెతెచ్చిన గొప్ప నాయకుడు దుదిల్ల శ్రీపాద రావు అని, రాజకీయా ల్లో ఆజాతశత్రు వుగా పేరుగాంచిన మంచి నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు 27వ వర్ధంతిని కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ హాజరై ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ దివంగత మాజీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు స్పీకర్ పదవికే వన్నెతెచ్చిన నాయకుడు అని అన్నారు. మంథని నియోజక వర్గం ఏజెన్సీ ప్రాంతం అయిన ప్పటికీ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ముందున్న ఏకైక నాయకుడు అయన అని తెలిపారు. అడుగుజాడల్లో ఆశయ సాధన కోసం నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని బట్టు కరుణాకర్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఓరుగంటి రాధ, ధరావత్ శారద, పొనగంటి మేఘన శ్రీనివాస్, ఎర్రవెల్లి అరుణ్ రావు, కురుమిళ్ళ శ్రీనివాస్, బడితల వెంకటస్వామి, ఇస్లావత్ రాజు నాయక్, బొడ్డు అశోక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షు లు వేంపటి భువన సుందర్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బేతెల్లి మధుకర్ రెడ్డి, ఐఎన్‌టియుసి నాయకులు అజ్మీర తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కడారి మాలతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గిల లక్ష్మి, జిల్లా కార్యదర్శి నలికా పరమేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డల వెంకీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేస్ ఆంబులెన్స్ ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కింద రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నేషనల్ శైవేస్ ఆధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన ఆంబులెన్స్‌ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో చేపట్టిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నూతన ఆంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆంబులెన్స్ ద్వారా జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణమే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు భరదావజ్, శ్రీనివాస్, ఆర్టీఏ సభ్యులు అభి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యుత్ కార్మికుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట విద్యుత్ కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శిబిరాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, అన్ మ్యాన్డ్ కార్మికులు పీస్ రేట్, స్పాట్ బిల్, హమాలి కార్మికులు తమ న్యాయమైన సమస్యల కోసం గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ రంగంలో వివిధ కేటగిరీలో 25 వేల పైగా ఉన్న కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో విద్యుత్ కార్మికుల పాత్ర ప్రధానమైనదని, ఉద్యమకారునిగా విద్యుత్ కార్మికులు చేసే సమ్మెకు నా మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గెజిట్ తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లి ఆపారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందని వారిని విద్యుత్ రంగంలో విలీనం చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన ఈ ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుందని, ఇప్పటివరకు విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదురేవంత్ రెడ్డి అని విమర్శించారు. పిసిసి అధ్యక్షులుగా పాదయాత్ర చేస్తున్నా సమయంలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నికలు అప్పుడూ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం విద్యుత్ కార్మికులను 25000 మంది ఆర్టిజన్స్ , ఇతర మిత్రులను ఉద్యోగ భద్రత కార్డు లేనటువంటి అందరిని కూడా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ఇంకో రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నార సంవత్సరాలు అవుతోందని, ఇప్పటి వరకు ఎందు అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా నాయకులు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ నాయకులు, విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెల రోజులుగా విద్యార్థుల్లో ఉత్కంఠ రేపిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నెక్కొండ మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్ జిల్లా పరిధిలోని ఫాదర్ కొలంబో, హైస్కూల్ రెండు పరీక్షా కేంద్రంలో మొత్తం 487 మంది విద్యార్థులు నమోదు చేసుకగా హాజరు విషయానికి వస్తే అధికారిక లెక్కల ప్రకారం ఇద్దరు విద్యార్థులు మాత్రమే గైర్హజరయ్యారని, మిగతా 485 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. నెల రోజులు పాటు పరీక్షల సందడి కొనసాగినప్పటికీ, పరీక్షల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా సాగడంపై అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల కన్నా రోజుల తరబడి సాగుతున్న పరీక్ష లెక్కలో ఎక్కువ టెన్షన్ పెడుతున్నాయంటూ కొందరూ వ్యంగ్యంగా స్పందించడం గమనార్హం. మొత్తానికి పరీక్షలు ప్రశాంతంగా ముగియడం సంతోషకరం.

## సీపీఎస్ విధానం రద్దు చేయాలి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని, సీపీఎస్ విధానం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ జెండా ఆవిష్కరణ, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి తమ హామీ నిలబెట్టుకుని ఉపాధ్యాయులు అందరినీ పాత పెన్షన్ పథకంలోకి తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటవెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు కృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, మరెడ్డి, బాధ్యులు శ్రీనివాస్, ఉప్పలయ్య, రవీందర్, మహేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా చర్యలు

**ప్రజాపక్షం/వాజేడు:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు పై గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాజేడు పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. గ్రామస్తులకు రోడ్డు భద్రత చర్యలు, హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ వంటి కీలక అంశాలపై వివరించారు. ఈ రోడ్డు భద్రత కమిటీలో గుమ్మడిదొడ్డి సర్పంచ్ భరత్ కుమార్, ఉప సర్పంచ్ రాజేశ్వరి, కానిస్టేబుల్ దబ్బకట్ల వెంకన్న, సెక్రటరీ స్వరూప, బోదెబోయిన సాగరిక, మొడం రాంప్రసాద్, కోరం ఆనంద్, కోరం అరుణ్ కుమార్, ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించకుండా పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 88 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం వరకు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సుదూర ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తున్నారని, పరిష్కారంలో జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై బైక్ స్కిడ్..వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ నుండి సూరిపల్లి గూడూరు వెళ్లే మార్గంలో హనుమాన్ ఆలయం సమీపంలో ఆదివారం సాయంత్రం ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై జొన్నలు ఆరబెట్టడంతో బైక్ నియంత్రణ తప్పి స్కిడ్ అయి పడిపోవడంతో సూరిపల్లి గ్రామానికి చెందిన పూజారి వెంకన్న తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం గాయపడిన వెంకన్నను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రోడ్లపై ధాన్యాలు ఎండబెట్టడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణ చర్యలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పోటు రంగారావుపై ఎన్ఐఏ నోటీస్ ఉపసంహరించుకోవాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పోటు రంగారావు పై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ఇచ్చిన నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేట లోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతు లపై ఉక్కుపాదం మోపటం, అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించటం సర్వసాధారణమైపోయిందన్నారు. అందులో భాగంగా ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తున్న పోటు రంగారావుకు నోటీస్ ఇవ్వటం సరికాదన్నారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఎన్నో చర్యలను ఖండిస్తూ రాజ్యాంగ హక్కులను కాపాడాలని, అనేక ఉద్యమాలు, పోరాటాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి సాక్షిగా విచారణకు రమ్మని నోటీసు పంపటం అప్రజాస్వామికమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అద్దురి రాజు, డివిజన్ నాయకులు దార లింగయ్య, కత్తుల కొమురయ్య బానోతు జవహర్ లాల్, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అరైవ్ సేఫ్ అలైవ్ సేఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎస్ఐ జి.ఉపేందర్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/టేకుమట్లః** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ స్వరూప రాణిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లతో స్వరూప రాణిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాళేశ్వరం దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/కాళేశ్వరంః** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం నేడు (సోమవారం) ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మహేష్ ప్రకటించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కాళేశ్వరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు విషయంలో గత ఏడాదిన్నర కాలంగా అనేక మార్లు వాయిదా పడిన ఆలయ నూతన పాలకమండలి నియామకానికి ఎట్టకేలకు మంత్రి శ్రీధర్ బాబు పచ్చ జెండా ఊపి పాలకమండలి సభ్యుల పేర్లను ఖరారు చేయగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి ఇటీవల పాలకమండలికి సంబంధించిన అధికారిక నియామకం ఉత్తర్వులు జారీ చేసారు. ఎక్స్‌అఫీషియో సభ్యునిగా ఆలయ అర్చకుడితో సహా 12 మంది సభ్యులు గల ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం సభ్యులలో ఒకరైన మంథని ప్రాంతానికి చెందిన అవధానుల మోహన్ శర్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ పదవి వరించనుంది. చైర్మెన్ రేసులో మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులున్న మోహన్ శర్మకు మిగతా సభ్యులు ఆమోదం తెలిపి చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. రెండేళ్ళ పాటు కొనసాగనున్న ఆలయ నూతన పాలకమండలికి వచ్చే మే నెలలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాలు,వచ్చే ఏడాదిలో జరిగే గోదావరి పుష్కరాలు కీలకంగా మారనునుండగా, అధిపత్య ధోరణిలో ఎవరికి వారే యమునా తీరే అనే రీతిలో గాడి తప్పిన దేవస్థానం సిబ్బంది విషయంలో నూతన పాలకమండలి ఎంత వరకు సఫలీకృతం అవుతుందోనంటూ భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర, పెద్దతండా బి, కోతులబాద, పెద్ద తండా, రాఘవాపురం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటి చైర్పర్సన్ మంజుల భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జిట్టబోయిన రమ్య, ప్రశాంత్, తిరుపతి, మల్లయ్య, పద్మ, మంజుల, ఏపీఎం వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు మల్లారెడ్డి, రాఘవరావు, యాకాంతరావు, ఏఈవో రాధిక, సీసీలు శోభ, అనురాధ, రైతులు పాల్గొన్నారు.

# గూడూరును ఆదివాసీ నియోజకవర్గంగా ప్రకటించాలి

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్



**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలాన్ని ఆదివాసీ నియోజకవర్గంగా ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈమేరకు సోమవారం గూడూరు తహసీల్దార్ నాగభవానికి పార్టీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. దేశ వ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో గూడూరును ప్రత్యేకంగా ఆదివాసీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు కోరారు.గతంలో తాలుకా సమితిగా పరిపాలన జరిగిన గూడూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు అవసరమని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా గూడూరు కేంద్రంగా జాయింట్ యాక్షన్ కమిటి (జెఎసీ) ఏర్పాడి నియోజకవర్గ ఏర్పాటుకు కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.అయితే కొన్ని నాన్ ఆదివాసీ మండలాలను కలిపి గూడూరు నియోజకవర్గం ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.గూడూరు ప్రాంతంలో సుమారు 80 శాతం మంది ఆదివాసీలు నివసిస్తున్నారని వారిలో ఎక్కువ మంది పోడు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని వివరించారు. విద్య, వైద్యం, రవాణా, వ్యవసాయ వంటి రంగాల్లో ఆదివాసీలు వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లు విద్యుత్ విద్యా సంస్థలు వైద్యసదుపాయాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అటవీ ఉత్పత్తుల సేకరణ మార్కెటింగ్ ధరలు నిర్ణయంలో ఐటిడిఏ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడం లేదని ఆరోపించారు. రాజ్యాంగంలో షెడ్యూల్ 5,6 నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంలో పాటు 1/70చట్టం పేసా చట్టం అటవీ హక్కుల చట్టం 2006లను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనేపథ్యంలో గూడూరు, పాకాల కొత్తగూడ, గంగారం, గార్ల, కేసముద్రం, మండలాలను కలిపి గూడూరును ఆదివాసి నియోజకవర్గంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్‌ను ఇప్పటికే జెఏసి రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా వెల్లడించినట్లు తెలిపారు.గూడూరు నియోజకవర్గం ఆదివాసీ ప్రాంతంగా ఏర్పడితే స్థానిక ఆదివాసీ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధన కోసం ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు దనసరి గోపన్న, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధబోయిన జీవన్, పివైఎల్ రాష్ట్ర నాయకులు జోగా రణదీర్ , వల్లపు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# అజాత శత్రువు శ్రీపాదరావు

## జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కోట రాజబాబు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అజాత శత్రువు మాజీ శాసనసభాపతి స్వర్గీయ శ్రీపాదరావు అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు.సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాదరావు వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధానకూడలి వద్ద,మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని శ్రీపాదరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని అభివృద్ధి ప్రధాత శ్రీపాదరావు అని అన్నారు.శ్రీపాదరావు మంథని నియోజకవర్గంలో అనేక పాఠశాలలు,కళాశాలల ఏర్పాటుకు కృషి చేసారని శాసనసభాపతిగా అసెంబ్లీలో ఆయన వ్యవహరించిన తీరు ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో,సీనియర్ కాంగ్రెస నాయకుడు కట్కం అశోక్,మాజీ జడ్పిటిసి,వ్యసాయ సహకార చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీ ఎంపిటిసి ఆకుతోట సుదాకర్,నాయకులు శ్రీనివస్‌రెడ్డి,విలాస్ రావు,బుర్రి శివ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన కౌన్సిలర్లు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మండల తహసీల్దార్ గా ఇటీవల పదవి భాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ లక్ష్మీ రాజయ్యను భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ మోతె రాజు,12వ వార్డు కౌన్సిలర్ బొంతల సతీష్ కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ బడితెల స్వామి తహసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జంగేడు లో పరిధిలో గల జంగేడు, కాశింపల్లి, వేశాలపల్లి, పెద్దకుంటపల్లి గ్రామాలలో రైతుల భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు రాక, భూములు ఆన్ లైన్ కాకపోవడంతో రైతు బంధు, రైతు బీమా ఇతర పథకాల లబ్ది పొదలేకపోతున్నారని, చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ ను కోరారు.అలాగే సాదబైనామా ద్వారా భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ ను తమ గ్రామాలకు వర్తింపజేయాలని తాసిల్దార్ కు వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ భూసమస్యల పరిష్కార దిశగా తన తనవంతు సహాయసహకారాలు అందించగలనని కౌన్సిలర్లకు తెలిపారు. తదనంతరం తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, జిపిఓ బండి శ్రీనివాస్ లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోడు వెంకటేశ్వర్లు, మాద షణ్ముఖ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందించడంలో నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/ కాటారం:** మండలకేంద్రంలోని జిసిసి రేషన్ బియ్యం అందించడంలో సేల్స్ మెన్ నిర్లక్ష్యం వహిస్తూ సమయానుకూలంగా అందించడం లేదని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సేల్స్‌మెన్ వ్యవహారంతో పేద లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే కాకుండా రేషన్ అందిస్తున్న సమయంలో గంటల తరబడి నిలబడాల్సి వస్తోందని దీంతో ఆర్థికంగా శారీరకంగా కుంగిపోతున్నామని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలాంటి పరిస్థితులు ఎదురౌతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల ఒకటవ తేదీ రాగానే య్యం కోసం ఆశగా ఎదురు చూసే పేద బడుగు వర్గాల ప్రజలు సమయానిక రేషన్ అందక అనేక ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని ప్రజల్లో ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సేల్స్ మెన్‌పై చర్యలు తీసుకుని లబ్దిదారులకు సమయానికి రేషన్ బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం /నడికూడ :** నడికూడ మండలం పులిగిల్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తుగా భారత రాజ్యాంగ శిల్పి బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని, కుల వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని స్థాపించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన సూచించిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా, పద్మ, రాజేష్, రమేష్, అటెండర్ సూరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ జీవితంపై ప్రసంగాలు చేసి,నినాదాలు చేశారు.కార్యక్రమం ఉత్సాహాభరితంగా సాగింది. చిన్నారులందరికీ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చిన్నారులచే ప్రతిజ్ఞ చేయించడం పాఠశాల తరపున అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంటర్ ప్రథమ ఫలితాల్లో సరస్వతీ దీపికలు



GANDESIRI AMULYA



GANDESIRI ANUNYA

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కవల విద్యార్థినులు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన గందెసిరి సంతోష్ కు చెందిన ఇద్దరు కవల కూతుర్లైన గందెసిరి అమూల్య, అనూహ్యలు హన్మకొండలోని వొలోసిటి అకాడమిలో ఇంటర్ బైపిసి ప్రథమ సంవత్సరంచదువుతున్నారు. ఆదివారం వెలువడిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఇద్దరు విద్యార్థినులు పోటాపోటీగా అమూల్య 470 మార్కులకు 468 మార్కులు సాధించగా మరో విద్యార్థిని అనూహ్య 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఇరువురు కవల విద్యార్థినులు రెండో ర్యాంకులో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సరస్వతి కుసుమాలకు స్థానికులు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

# పెసరు రాజుకు అభినందనలు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ఫర్ విమెన్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీ గా పని చేస్తున్న పెసరు రాజు కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.రాజు హైపర్ స్పెక్ట్రల్ ఇమేజ్ క్లాసిఫికేషన్ యూజింగ్ 3డి సివిఎన్ఎన్ అనే అంశంపై ఎన్ఆర్ఎస్ సీ ఇస్రో శాస్త్రవేత్త అయిన డాక్టర్ ఎం. నరేష్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టర్ ఆఫ్ తత్వశాస్త్రం (పిహెచ్.డి) పట్టాను పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు, అకాడెమిక్ సమన్వయకర్తలు, డాక్టర్ టి. అర్చన, ఎం. వేణు గోపాల్ రెడ్డి గారు, బోధన, బోధనేతర సిబ్బంది ఆయనను అభినందించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య, శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, అధిక వేగాన్ని నియంత్రించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం వంటి చర్యలు ప్రమాదాల తగ్గింపుకు కీలకమని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి ప్రమాదం సంభవించిన పుడు బాధితులను గంటలోపు ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని, అలా సహాయం చేసిన వారికి ౹ఁaర హవీర్ అవార్డు"తో పాటు రూ.25,000 నగదు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్పీ నరేష్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్టీఓ సంధాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ మధుసూదన్, ఆర్టీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీకి ఎన్నికైన సభ్యులకు సన్మానం



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కమిటీకి ఎన్నికైన మండలం నుంచి జిల్లా అధికార ప్రతినిధిగా అయ్యోరి యానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గా చింతా పున్నారావు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏంపెల్లి సమ్మయ్య అలాగే భద్రాచలం సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థాన కమిటీ మెంబర్ గా పూజారి సురేంద్ర బాబు ను కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా బొకే లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, కొంకతి సాంబశివరావు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాదా మల్లయ్య, మండల నాయకులు బాసరికాని హరికృష్ణ, ఏంపెల్లి వీరస్వామి, జిల్లా యూత్ నాయకులు ఎర్ర నరేష్, మండల యూత్ సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్యా కుమార్, మండల యూత్ నాయకులు మూగల చంటి గద్దల మురళి, మండల నాయకులు బోడ రామచందర్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి అవగాహన రహ్-వీర్ పోస్టర్ల ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రజాపక్షం/సంగారెడ్డి : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం కలెక్టర్ చాంబర్లో రహ్ వీర్ ,ట్రాఫిక్ నిబందనలకు సంబందించిన అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా అలైవ్ కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి అరుణతో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర షాపింగ్ మాల్‌ను ప్రారంభం

ప్రజాపక్షం/సంగారెడ్డి : వెంకటేశ్వర షాపింగ్ మాల్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు, సినీ నటి నిధి అగర్వాల్ ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కొనుగోలు దారులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడి ధరలో విక్రయించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. సదాశివపేట పట్టణంలో నూతనంగా ప్రారంభించిన వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచేసిన ,స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు లతో కలిసి షాపింగ్ మాలును ప్రారంభించి జ్యోతి వెలిగించారు. షాపింగ్ మాల్ యజమానిని నీలి వెంకటేశం బ్రదర్స్ అండ్ సన్స్ హరీష్‌రావుకు సాదరంగా స్వాగతం పలికారు. హరీష్‌రావు తో పాటు వచ్చిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ,సదాశివపేట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పట్నం మాణిక్యం కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయి నాథ్,శివరాజ్ పాటిల్ టీఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులకు నీలి వెంకటేశం కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించారు.

## రైతులకు ఏలాంటి సేవలు చేయని రైతు కేంద్రాలు ఎందుకు ?

ప్రజాపక్షం/సంగారెడ్డి : రైతులకు సంబంధించి ఏలాంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. సదాశివపేట లోని షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన హరీష్‌రావు తరువాత స్థానిక రైతు సేవా కేంద్రాన్నిసందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన శనగ పంటను ప్రభుత్వ మద్దతులతో కొనుగోలు చేయకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే రైతు సేవ కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాలు రైతులకు ఏలాంటి సేవలు చేయడం లేదని అలాంటప్పుడు ఎందుకు ఈ సేవా కేంద్రాలు అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసిఆర్ ప్రభుత్వ పాలనలో రైతులకు పంట పండించే సమయానికి రైతు బందు ఇచ్చేవారన్నారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ విషయమే మరచిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ సంవత్సరం పత్తి పంటలో కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారని కనీసం పండించిన శనగలను కూడా కొనలేక కోటలు అయిపోయిందంటూ తిప్పి పంపడం సరికాదని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో ప్రభాకర్ తోపాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు టీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలి



ప్రజాపక్షం/కొడిపల్లి : కొడిపల్లి మండల వ్యాప్తంగా సోమవారం ప్రజాపాలన గ్రామసభలు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. మండల పరిధి ధర్మసాగర్ గ్రామంలో సర్పంచ్ శివానందరెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో, నిర్వహించారు గ్రామంలో హెల్మెట్ లేని వారికి సర్పంచ్ శివానందరెడ్డి సొంత నిధులతో హెల్మెట్లను అందజేశారు. కొడిపల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచి చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన కొడిపల్లి తో పాటు పాంపల్లి సదాశివ పల్లి ధర్మసాగర్ మర్రిచెట్టు తండా పీర్ల తండా కన్నారం తోపాటు అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, స్థానిక ఎస్సై అమర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. వేగం కన్నా ప్రాణమే మిన్న అన్నారు ముఖ్యంగా యువత జాగ్రత్తగా వాహనాలు నడపలన్నారు. ఉజ్వల భవిష్యత్తును రోడ్డు ప్రమాదాలు ద్వారా నాశనం చేసుకోవద్దు అన్నారు. అనంతరం సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. చిన్నచిన్న తప్పిదాలే జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయన్నారు. అనంతరం ఎస్సై అమర్ మాట్లాడుతూ, మానవ తప్పిదాల వలన ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రజలు తమ వాహనాలను ప్రయాణాలకు ముందు క్షుణ్ణంగా పరీక్షించుకుని ప్రయాణాలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడితే ఆ వ్యక్తికే కాకుండా కుటుంబం మొత్తం చిన్న బిన్నమవుతుందని, అలాంటి రోడ్డు ప్రమాదాల సమస్యలు వ్యవస్థపై పడతాయన్నారు. అందరూ హెల్మెట్ ధరించాలి షీట్ బెల్ట్ ధరించాలి వాహన ధృవపత్రాలు ప్రయాణ సమయంలో కలిగి ఉండాలని గ్రామ కమిటీలు గ్రామంలో తరచూ భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తూ గ్రామస్తులు అందరూ హెల్మెట్ ధరించే విధంగా నిబంధనలు అనుగుణంగా వాహనాలు నడిపే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నారం సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, మర్రిచెట్టు తండా సర్పంచ్ రమేష్ నాయక్, పీర్ల ధన్ రాజ్ నాయక్, సలాపుత్వూర్ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ లింగం గౌడ్, ధర్మసాగర్ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు నాయకులు సత్యనారాయణ రెడ్డి, మర్రి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, రాజు, బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి లు నరహరి, వెంకటేశం, కారోబార్ ఎల్లం, గ్రామస్తులు వాహనదారులు డ్రైవర్లు మహిళా సంఘాలు యువజన సంఘాల నాయకుడు ఆయా గ్రామాల యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాపక్షం/రేగోడ్ : రేగోడ్ మండల పరిధిలోని సోమవారం ఆయా గ్రామాల్లో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై పోచయ్య అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా రేగోడ్ మండల పరిధిలోని మర్పల్లి 18 గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగిందని ఎస్ఐ పోచయ్య గ్రామంలో పంచాయతి వద్ద నిర్వహించారు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాటు వల్ల ప్రమాదాలు జరిగి జీవితాలు చిన్న భిన్నం అవుతాయని అన్నారు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే యాక్సిడెంట్ అవుతాయని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటుమియ ఉప్పరి సర్పంచ్ ధనలక్ష్మ మల్లికార్జున్ వైద్యాధికారి వికాస్ వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరక్టర్ శ్రీధర్ గుప్తా నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/రామాయంపేట: ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో బాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం, మండలంలోని పంచాయతీ కార్యాలయాల ఆవరణలో రహదారి భద్రతపై పోలీస్, మోటార్ వెహికిల్ అధికారుల సమక్షంలో ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని జాన్సీలింగాపూర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ ప్రజలు రహదారి భద్రతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అజాగ్రత్తల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు అవసరం అన్నారు. అక్కన్నపేటలో ఎస్ఐ బాల్‌రాజు, ఎవిఐ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్‌ను, ఫోర్ వీలర్ నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా దరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, మద్యం మత్తులో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ట్రాఫిక్ నిబందనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, చిన్న నిర్లక్షం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వివరించారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకునేలా చట్టాలు ఉన్నాయని ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజనికుమారి, మున్సిపల్ చైర్మైన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు, అక్కన్నపేట, జాన్సీలింగాపూర్ గ్రామాల సర్పంచులు బిక్కయ్యగారి యాదగిరి, మానెగల్ల రామకిష్టయ్య, ఉప సర్పంచులు ఎంఎన్ ప్రసాద్, మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/శివ్వంపేట : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ మధుకర్‌రెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ్వంపేటలో ఎస్ఐ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి వాహనాలు వేగంగా వెళ్లకూడదని, మైనర్లకు తల్లి దండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ప్రజలందరు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మండల ప్రత్యేకాదికారి ప్రతాప్‌సింగ్, ఎంపీడీఓ వెంకటలక్ష్మ్మ, డాక్టర్ సాయిసౌమ్య, జిల్లా స్పోర్ట్స్, యువజన అధికారి గంగాల రమేష్, కార్యదర్శి రమాదేవి, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మనోహరాబాద్ : ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ అన్నారు.మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ సుభాష్ గౌడ్ హాజరై అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా వాహనదారులు పూర్తిగా ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం ఎస్ఐ సుభాష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం



ప్రజాపక్షం/రామాయంపేట: గ్రామీణ ప్రజలకు ఉపాది కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ ఉపాది హామీ పథకం పనులు మండలంలోని అక్కన్నపేటలో సోమవారం ప్రారంబమయ్యాయి. సర్పంచు బిక్కయ్యగారి యాదగిరి, ఉప సర్పంచు ఎంఎన్ ప్రసాద్‌లు సంయుక్తంగా పనులను ప్రారంబించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని నిరుద్యోగులు. నిరుపేదలకు ఉపాది కల్పించడం కోసం ఈపథకం ఎంతగానో ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టడంతో పాటు ప్రజలకు ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈఅవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజుతో పాటు ఉపాదిహామీ కూలీలు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ప్రజాపక్షం/శివ్వంపేట : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. భూరత్నమ్మ కన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ సంస్థలో మిషన్ భగీరథ కార్మికులు దాదాపుగా వందమంది పనిచేస్తున్నారని, వీరికి ఐదారు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన అన్నారు. వేతనాలు పెండింగ్‌లోఉంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. జీఓ నెంబర్ 11 ప్రకారం వేతనాలు అడిగితే బెదిరింపులకు గురిచేస్తూ విధుల నుంచి తొలగిస్తున్నారని అన్నారు. కార్మికులందరికి జీఓ నంబర్ 11 ప్రకారం వేతనాలు అందించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కార్మికులకు అందరికి అందించాలన్నారు. అలాగే పెట్రోల్ అలవెన్స్, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, స్వామి, మల్లేశ్, అశోక్, పోచయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా



13 వార్డు కౌన్సిలర్ ఎర్రవిశాల నాగరాజుగౌడ్

ప్రజాపక్షం/సంగారెడ్డి : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా కౌన్సిలర్ ఎర్రవిశాలి నగరాజు గౌడ్ అన్నారు. స్థానిక చింత ప్రభాకర్ సూచనలతో ప్రజల వినతిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని 13 వార్డు కౌన్సిలర్ నాగరాజు గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ ప్రజలనుంచి వందకు పైగా వివిద రకాల సమస్యల గురించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన వినతిని పరిశీలించి సంబందిత శాఖలతో సంప్రదించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యవసరమైన వాటికి తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆమె అన్నారు. పారిశుద్ధ్యం వీది దీపాలు నీటి సరఫరా విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఈవారం ప్రజావాణికి 63 వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తం 63 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి త్వరిగగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యల వినతులను స్వీకరించి సంబందిత శాఖల అదికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రజల నమ్మకంతో తమ సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారని వాటి పరిష్కారంలో ఏలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. సంక్షేమం ,రెవెన్యూ ,వ్యవసాయం, గృహనిర్మాణం , మార్కెటింగ్, ఎంప్లాయ్మెంట్ తదితర శాఖలకు సంబందించిన వినతులను ప్రత్యేక దృష్టి తో తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం చూపకుండా బాద్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవెన్యూ డివిజనల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సహస్ర పాఠశాల దినదినాభివృద్ధి




### పాఠశాల చైర్మన్ ,టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని సహస్ర పాఠశాల రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అల్లెన్ ఇన్స్టిట్యూట్‌లో సహస్ర విలీనంతో మరో మైలురాయికి చేరుకుందని పాఠశాల చైర్మన్ ,టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. సహస్ర పాఠశాల,అల్లెన్‌తో కలిసి గత నెల 29న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో పాఠశాల విద్యార్థులతో పాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులతోపాటు,సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహస్ర పాఠశాల కరస్పాండెంట్ శ్రవణ్,డైరెక్టర్ హారిక, ప్రిన్సిపాల్ రాఘవేందర్,అల్లెన్ ప్రతినిధి నాగార్జున పాల్గొన్నారు.

## దొంతుల శ్రీనివాస్‌ను సన్మానించిన సర్పంచ్‌లు



**ప్రజాపక్షం/టేకుమట్లః** ప్రజాపక్షం/టేకుమట్లః మండల కేంద్రంలోని పిఆర్ఎంఆర్ గార్డెన్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన దొంతుల శ్రీనివాస్‌ను మండల సర్పంచ్‌లు కలిసి శ్రీనివాస్‌ను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్నో పదువులు పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్టపూర్ సర్పంచ్ నాంపెల్లి వీరేషం, సర్పంచ్‌లు బొడ్డు తిరుపతి,కుర్రె మల్లయ్య,నేరెళ్ల రామకృష్ణగౌడ్, అంబాల కిరణ్, తోట సాగర్, వంగ మమత, శ్రీధర్, మారం రచన శ్రీకాంత్,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అజయ్, విష్ణు తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అంటేనే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసే అవినీతి పార్టీ అణగారిన వర్గాల నుండి ఆదివాసీ కులం నుండి ఒక్కో మెట్టు ఎక్కుతూ నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించి మంత్రి అయిన సీతక్క ని చూసి ఓర్చుకోలేక బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేయిస్తుంది. తెలంగాణ ఉద్యమ నాయకులు అని చెప్పే క్రిశాంక్ నువ్వు ఈ దొంగ మాటలు ఎందుకు మాట్లాడుతున్నావు కావాలని మంత్రి సీతక్క మీద అత్యుత్సాహం ప్రదర్శిస్తూ గత మార్చి నెల 17న అసత్య ఆరోపణలు చేసావు మంత్రి సీతక్క శాఖలో 8 కోట్ల అవినీతి అని మొదట చెప్పి ఇప్పుడేమో 30 కోట్ల అవినీతి అని చెప్తూ అవినీతి ఆరోపణలు చేస్తున్నావు. పదే పదే మంత్రి సీతక్క గురించి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తావిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సునుకానందం పొందుతున్నావు నీకు నిజంగా దమ్ముంటే కోర్టుకు వెళ్ళు, న్యాయపరంగా కొట్లాడు అంతేకాని ఏది పడితే అది మాట్లాడి ఏ ఆధారం లేకుండా నిందలు వేసి మంత్రి సీతక్క కీర్తిని చెడగొడత అంటే ఊరుకోం, అని ఇది వరకే చెప్పినాం బరాబర్ అదే చేస్తాం మీ పెద్ద దొర చిన్న దొర చేసిన అక్రమాలను ఆధారాలతో సహా బయటపెడుతుందని ఓర్చుకోలేక కావాలని మంత్రి సీతక్క ని లక్ష్యంగా చేసుకొని సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు చేయడమే మీ పనిగా పెట్టుకొని ఆమె ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. అలాంటి మంత్రి సీతక్క నీ చిన్న దొర దగ్గర మెప్పుకోసం సిగ్గులేకుండా ఆరోపణలు చేయడం హీనాతి హీనం ఇంకోసారి మంత్రి సీతక్క ని లక్ష్యంగా చేసుకొని అవినీతి ఆరోపణలు చేస్తే చీరి చింతకు కడతాం ఖబర్దార్ క్రిశాంక్ అని అయ్యోరి యాణయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, కొచాదా మల్లయ్య, ఎడ్ల నరేష్, బాసారికాని హరి కృష్ణ, ఏంపెల్లి వీరస్వామి, భూక్యా కుమార్, మూగల చంటి గద్దెల మురళి, బోడ రామచందర్ పాల్గొన్నారు.

## నిజం గడప దాటేలోపే..అబద్దాలతో కాంగ్రెస్ అధికారంలోకి

### ముదిరాజ్ బిడ్డలంటే ఎనలేని ప్రేమ...

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** నిజం గడప దాటక ముందే.... అబద్ధం ఊరంతా చుట్టేస్తుందనే సామెతలాగనే,కాంగ్రెస్ నాయకులు చెప్పిన అబద్దాలను బయటి ప్రాంతాల ప్రజలు నమ్మి మోసపోయారని,కానీ సిద్దిపేట ప్రజలు మాత్రం వారి మాయమాటలకు ఎక్కడా లొంగలేదని,మోసపోలేదని మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పాండవపురం(బొగ్గులోని బండ) గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. పాండవపురం ప్రజలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ,ఊరికి గుడి కావాలన్న కోరిక అమ్మవారి దయతో నేరవేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాండవపురం ప్రజలంటే,ఇక్కడి ముదిరాజ్ బిడ్డలంటే నాకు ఎనలేని ప్రేమ అని,మీరు నాపై అంతే అప్యాయతను చూపిస్తారని అందుకే మీరు అడిగిన ప్రతి ఒక్క పనిని చేశానని,గుడికి స్థలం,ఆలయ నిర్మాణానికి తొలి విడుత ఐదు లక్షలు రూపాయలు,గుడి ఫ్లోరింగ్‌కు గ్రానైట్,పండుగకు మరో లక్ష రూపాయలు అందించానన్నారు. పెద్దమ్మ తల్లి దయతో పాండవపురం మరింత అభివృద్ధి చెందాలని,యువతకు మంచి విద్య,ఉద్యోగ అవకాశాలు దొరకాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి దయతో ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్,ఉప సర్పంచ్ అంజనేయులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రాణాల్ని కాపాడే నిరంతర యజ్ఞం

### ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### సిఐ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రాణాల్ని కాపాడే నిరంతర యజ్ఞమని,ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి 18 వ తేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు ఎస్సై పవన్ కుమార్,ఎస్సై 2 సాయి శశాంక్ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ భద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రజల ప్రాణాల్ని కాపాడే నిరంతర యజ్ఞమని అన్నారు.గ్రామ గ్రామాన ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం,కమిటీల ద్వారా స్థాణిక సమస్యలను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం,రోడ్డు ప్రమాదల వల్ల కలిగే సామాజిక,వ్యక్తిగత నష్టాలను అరికట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ప్రతీ కుటుంబం ఏదో ఒక వ్యక్తపై ఆధారపడి ఉంటుందని క్షణికావేశంలో చేసే తప్పులు జీవితాంతం కోలుకోలేని గాయాల్ని మిగిస్తాయని అన్నారు.దేశ భవిశ్యత్తు యువత పై ఆధారపడి ఉంటుందని నిత్యం జరుగుతన్న ప్రమాదాల్లో యువత ఎక్కువ ప్రాణాలు కోల్పోవడం రాష్టానికి దేశానికి పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేసారు.అతి వేగంతో వెళ్లేముందు ప్రతి ఒక్కరూ కుటుంబ బాధ్యతలను గుర్తికు చేసుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత కమిటీలు తమ బాధ్యతగా యువత,మైనర్లు వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం సభలకు హాజరైన వారితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శశాంక్,ప్రజాప్రతినిధులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీపాదరావు వర్ధంతి

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలో మాజీ శసనసభాపతి పాదరావు వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిచారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీపాదరావు విగ్రహానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ కారెంగుల తిరుపతి గౌడ్ శ్రీపాదరావు జ్ఞపకార్థం ఆయన చిత్రపటాలను పంపిణీ చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు సేవలు చరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య, నాయకులు గద్దె సమ్మి రెడ్డి,చీమల సందీప్, మహేష్ గౌడ్,కుంబం స్వప్న,తెప్పల దేవేందర్,గంట దేవదాస్,మజీద్, జగదీశ్ రెడ్డి,జాడి మహేశ్వరి పాల్గొన్నారు.

## బుచ్చంపేటలో సొసైటీ ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో బుచ్చంపేట గ్రామంలో రైతు సేవ సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రన్ని పంచాయతి రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మకుండా ధాన్యం కొనుగోలు సెంటర్ లో రైతులు అమ్ముకోవాలని తెలంగాణ ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క మంచి ఉద్దేచంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు చేశారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు సెంటర్ లో ధాన్యాన్ని అమ్మినచో రెండు రోజులలో రైతుల అకౌంట్లో జమ అవుతాయి అని దళారులను రైతులు నమ్మి మోస పోకుండా ధాన్యం కొనుగోలు సెంటర్ లో అమ్మాలని రైతులకు పిఆర్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, పూజారి సురేందర్ భగవాన్ రెడ్డి, గడ్డం శ్రీహరి, ఎంపెల్లి సమ్మయ్య, సామ మల్లారెడ్డి, గడ్డం పరమేష్, ముకుందరెడ్డి, ఎడ్ల నరేష్, సోమ శ్రీనివాస్ రెడ్డి, భాను, పన్నాల కొండల్ రెడ్డి, రాములు, సెంటర్ ఇంచార్జి సోమయ్య, సామ రేణుక, హేమలత లక్ష్మి పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామ టౌన్: శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ హైధరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 202627 విద్యాసంవత్సరానికి గాను తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలు, పేదరికంలో ఉన్న బాలికలు పదో తరగతి పూర్తి చేసిన బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి కోదండ రాములు ఒక ప్రకటనలో తెలిపారు.